MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 286 | శుక్రవారం 8 ఆగస్టు 2025 | పేజీలు : 4 | వెల : 3/-



## వైజాగ్ లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన

# ఆంధ్ర ప్రీమియర్ లీగ్



హాజరైన కేంద్ర విమానాయన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, విక్టరీ వెంకటేష్ , కేశినేని శివనాథ్ సానా సతీష్ బాబుఎంపీ ఎమ్.శ్రీ భరత్

ఆంధ్రాలో ప్రతిభ ఉన్న క్రికెటర్లకు గుర్తింపు లభిస్తుంది.. ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు... ప్రత్యేక ఆకర్షణగా సినిమా హీరో విక్టరీ వెంకటేష్

ఏపీఎల్ సీజన్ 4 మొదటి మ్యాచ్ కాకినాడ కింగ్స్ అమరావతి రాయల్స్ తో ప్రారంభం

క్రీడాభిమానులతో కోలాహలంగా మారిన విశాఖ స్టేడియం



**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి విశాఖపట్నం ఆగస్టు 8**

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైజాగ్ లోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నందు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్ 4 అంగరంగ వైభవంగా ప్రారంభమైంది ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని చిన్ని రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు నాయకత్వంలో ప్రారంభమైంది పెద్ద ఎత్తున విద్యార్థులు క్రికెట్ క్రీడాభిమానులు తరలివచ్చారు వైజాగ్ స్టేడియం కిటకిటలాడింది సినిమా స్టార్ విక్టరీ వెంకటేష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారుఏపీఎల్ సీజన్ 4 ప్రారంభోత్సవ వేడుకలకి హాజరైన విద్యార్థులు స్నాక్స్ , విందు ఏర్పాటు చేసిన ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్విద్యార్థులను ఎంతోగానో ఆకట్టుకున్న లేజర్ షో, స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచిన హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ డ్యాన్స్ షో క్రీడాకారులతో ముచ్చటించిన ముఖ్యఅతిథులు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, హీరో విక్టరీ వెంకటేష్లిపరిచయం చేసుకున్నారు ఏపీఎల్ సీజన్లో మొత్తం ఏడాది ఏడు టీం లో పాల్గొంటున్నాయి ఈ కార్యక్రమంలో ఏపీఎల్ చైర్మన్ సృజన కృష్ణ రంగారావు ఏసీఏ ట్రెజరర్ శ్రీనివాస్ కౌన్సిలర్ విష్ణు ఐపీఎల్ గవర్నింగ్ కమిటీ సభ్యులు మాజీ కార్యదర్శి చాముండేశ్వరి నాథ్ భారత మాజీ క్రికెటర్ ఎమ్మెస్ కె ప్రసాద్ మహిళా క్రికెటర్ మిథాలీ - మిగతా2లో









## 'ఉజ్వల' కొనసాగింపు, సాంకేతిక విద్యకు 'మెరిట్' స్కీమ్..

- కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు
- 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఇందుకోసం రూ.12,000 కోట్లు
- ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ సిలిండర్‌ను కేంద్రం సబ్సిడీపై అందిస్తోంది.

## 14 మంది ఎస్‌పీఎస్ అధికారులకు

# ఐపీఎస్‌లుగా పదోన్నతి




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ..కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎస్‌లుగా ఎన్నికైనా అభ్యర్థులు ఒక సంవత్సరం పాటు ప్రొబేషన్‌లో ఉండాలని సూచించింది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన పదోన్నతి కమిటీ పదోన్నతులకు ఆమోదం తెలిపింది. 2010 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది. దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఇవాళ కమిటీ విడుదల చేసింది.

## పద్మావతి అమ్మవారి ఆలయంలో

# శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం

### విశేషంగా ఆకట్టుకున్న అష్టలక్ష్మీ మండపం





**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 8**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ ఆస్థాన మండపంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. ఈ పర్వదినాన అమ్మవారు బంగారు చీరతో విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థాన మండపానికి వేంచేపు చేసి పద్మపీఠంపై ఆశీనులను చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీ సహస్రనామార్చన, అష్టోతర శత నామావళి నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని రోజా, చామంతి, మల్లె, సంపంగి, తులసి, పన్నీరు ఆకు, మరువము, తామరపూలు, వృక్షి వంటి సాంప్రదాయ పుష్పాలతో అమ్మవారిని ఆరాధించారు. ఈ సందర్భంగా అమ్మవారిని 9 గ్రంథులతో(నూలుపోగు) అలంకరించారు. ఒక్కో గ్రంథిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు.భవిష్యోత్తర పురాణంలో వ్యాస భగవానుడు వరలక్ష్మీ వ్రతం పూజావిధానాన్ని, మహత్యాన్ని తెలియజేశారని ఆలయ అర్చకులు శ్రీ శ్రీనివాస ఆచార్యులు తెలిపారు. పూర్వం శంకరుడు పార్వతిదేవికి ఈ వరలక్ష్మీ వ్రతం విశిష్ఠత, ఆచరించవలసిన విధానాన్ని తెలియ చేసినట్లు - మిగతా2లో

## వైసీపీకి, వైఎస్సార్‌కు

# సంబంధం లేదు

- షర్మిలా హాట్ కామెంట్స్
- కూటమి ప్రభుత్వం వైసీపీపై కోపాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల మీద చూపిస్తుంది
- తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర
- చివరి క్షణం దాకా తన జీవితాన్ని ప్రజల కోసమే



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం వైసీపీపై కోపాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల మీద చూపిస్తుందని ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడారు. అసలు వైసీపీకి, వైఎస్సార్‌కు ఏం సంబంధం అని నిలదీశారు. మహానేత వైసీపీ పేరు పెట్టినంత మాత్రాన ఏమైనా ఆయన వారి సొత్తా.. లేక పేటెంట్ రైటా అని షర్మిలా ప్రశ్నించారు. వైఎస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక గొప్ప ముఖ్యమంత్రి అని గుర్తు చేశారు. చివరి క్షణం దాకా తన - మిగతా3లో

## మాజీ సైనికుడి భూ వివాదంపై విచారణ జరిపించండి

- ముఖ్యంగా అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి
- రెవెన్యూ శాఖలో ముఖ్య కార్యదర్శి స్థాయిలోనూ ఇందులో ప్రమేయం ఉందన్న ఆరోపణలు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం**

మాజీ సైనికుడి భూ వివాదం, విశాఖలో ల్యాండ్ గ్రాబింగ్, రెవెన్యూ సంబంధిత భూములపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపించాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ గురువారం లేఖ రాశారు. ఎండాడలో మాజీ సైనికుడి భూవివాదంపై విచారణ కోరుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెవెన్యూ మంత్రికి సైతం ఆయన లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. 'ఎండాడలో మాజీ సైనికుడి భూవివాదంపై విచారణ కోరుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెవెన్యూ మంత్రికి సైతం ఆయన లేఖ రాశారు. 'ఫ్రీహోల్డ్ భూముల - మిగతా3లో



# వైజాగ్ లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఆంధ్ర ప్రీమియర్ లీగ్

-మొదటిపేజీ తరువాయి

రాజ్ఏ పి ఎల్ గవర్నింగ్ కమిటీసభ్యులు రంజీ క్రికెటర్ వినోద్ కుమార్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ప్రసన్న కుమార్ గీతారెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇతర తెలుగుదేశం నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు మొదటి మ్యాచ్ విక్టరీ వెంకటేష్ టాస్ వేసి లాంఛనంగా ప్రారంభించారు టాస్ గెలిచి బౌలింగ్ ఎన్నుకున్న అమరావతి కెప్టెన్ విహారి కాకినాడ టీం కెప్టెన్ భరత్ టీ మొదటి బ్యాటింగ్ ప్రారంభించింది

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు ముఖ్య అతిథి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం కన్నా ఈ ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అద్భుతంగా పని చేస్తున్నదని ఈ గవర్నమెంట్ ఏపీఎల్ ద్వారా ఎంతో మంది ప్రతిభ ఉన్న క్రికెటర్లు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి క్రికెటర్లకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్ని జిల్లాలలో ఉన్నటువంటి క్రికెటర్లందరినీ ఒక వేదిక మీదకు తీసుకొచ్చి ఇంత పెద్ద టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు వైభవ్ సూర్యవంశం లాంటి యువ క్రీడాకారులు ఆటను నేను చూశానని మన ఆంధ్రాలో కూడా అటువంటి క్రికెటర్లు తయారు కావాలని అందుకోసం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పనిచేయాలని కేంద్ర మంత్రి సూచించారు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నిర్వహణకు ఎంతగానో కష్టపడినా కృషిచేసిన ఎంపీలు కేసినేని చిన్ని సానా సతీష్ బాబు లా కృషి ఎంతగానో ఉందని వారిని అభినందిస్తున్నానని అన్నారుఈ సందర్భంగా అధ్యక్షులు ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ ఆంధ్రలో క్రికెట్ అభివృద్ధి కోసం గవర్నమెంట్ నిర్వహిస్తున్నామని ప్రతిభ ఉన్న వారిని గుర్తించేందుకు ఈ టోర్నమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని కేసినేని చిన్ని అన్నారు కార్యదర్శి సానా సతీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్ర నుంచి రాబోవు రోజుల్లో ఐపీఎల్ క్రికెటర్లను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఈ టోర్నమెంట్ ద్వారా మరింత ఎక్కువ మంది ఆంధ్ర నుంచి ఐపీఎల్ కు ఆడే అవకాశం ఉందని అందుకు ఈ టోర్నమెంట్ ఎంతగానో దోహదం పడుతుందని సానా సతీష్ బాబు అన్నారు 23వ తారీకు వరకు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏ పీ ఎల్ 4 వైజాగ్ లో జరుగుతుందని ప్రతి ఒక్కరూ ముఖ్యంగా క్రికెట్ క్రీడాభిమానులు క్రికెటర్లకు ఇది ఎంతగానో ఉపయోగపడు తుందని సానా సతీష్ బాబు అన్నారు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించినందుకు మీడియాకు అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని సానా సతీష్ బాబు అన్నారు టోర్నమెంట్ జరిగే అన్ని రోజులు అందరూ సహకారం అందించాలని టోర్నమెంట్ విజయవంతానికి తమ వంతు సహకారం ఇవ్వాలని మీడియా మిత్రులకు సానా సతీష్ బాబు విజ్ఞప్తి చేశారు ఆంధ్ర లోని అన్ని జిల్లాల నుంచి క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు సీనియర్ క్రికెటర్లు ఆంధ్ర క్రికెట్కు అనుబంధంగా ఉన్న క్రికెట్ క్లబ్బులు అందరూ ఈ ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు అన్ని జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు

# అన్నీ ఆయనే... అంతా ఆయనే...

-మొదటిపేజీ తరువాయి

పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నారో క్లియర్ కట్గా చెప్పేశారు. కానీ ఈసారి చంద్రబాబుకు బదులు లోకేశ్ ప్రెస్మీట్ పెట్టి..ఏపీ టు తెలంగాణ.. టీడీపీ టు వైసీపీ వయా జనసేన..ఇలా అన్ని అంశాలపై కన్ఫ్యూజన్ లేకుండా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.సింగపూర్ పర్యటనతో ఏపీకి రూ.45 వేల కోట్ల పెట్టుబడులు రానున్నట్లు చెప్పిన లోకేశ్..జగన్ హయాంలో మధ్య బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ను పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. విశాఖను ఐటీ హబ్గా డెవలప్ చేయాలనేది తమ ప్లాన్ అని చెప్పుకొచ్చిన ఆయన..ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్, జగన్ అరెస్ట్ ఇలా అన్ని అంశాలను టచ్ చేస్తూ..లోకేశ్ మాట్లాడిన తీరు ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది. ఏ విషయంలోనూ హైరాన పడకుండా చాలా జాగ్రత్తగా మీడియాను అడ్రస్ చేశారు యువనేత.పైగా ప్రభుత్వం తరపున అఫీషియల్ వాయిస్గా ఇన్ అండ్ అన్ని టాపిక్స్పై ఆన్సర్ చేశారు. సెన్సిటీవ్ ఇష్యూగా ఉన్న బనకచర్లపై ఏపీ సర్కార్ స్టాండ్ను చెప్పేశారు లోకేశ్. రాజకీయ ప్రయోజనాల కోసమే బనకచర్లపై రాద్ధాంతం చేస్తున్నారన్న ఆయన.. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలను ఉపయోగించుకుంటే తప్పేంటి? అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు తీసుకునే తెలంగాణ ప్రభుత్వం నిర్మించిందా అంటూ కీలక వ్యాఖ్యలు చేసి..బీఆర్ఎస్ లీడర్లు ప్రెస్మీట్ పెట్టేలా చేశారు. జగన్



అరెస్ట్ ఉంటుందా అంటూ మీడియా ప్రశ్నిస్తే కూడా అరెస్ట్ ఉంటుందని కానీ..అరెస్ట్ చేయమని కాని చెప్పకుండా చట్టం తన పని తాను చేసుకుంటూపోతుందని చెప్పుకొచ్చారు. టీడీపీలోకి అయినా..ఆ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా ఫ్యూచర్ లీడర్ లోకేశే. ఈ విషయంలో అందరికీ క్లారిటీ ఉంది. అందుకే ఇప్పటికే సొంత పార్టీ నేతలు ఆయన డిప్యూటీ సీఎం అని, సీఎం అని ఎలివేషన్ ఇస్తున్నారు. బీజేపీ పెద్దలు కూడా ప్రయారిటీ ఇస్తున్నారు. అయినా లోకేశ్ అవసరం లేని హడావుడి చేయట్లేదు. అలా అని మంత్రులు, వారి అనుచరుల తీరుతో ప్రభుత్వానికి బ్యాడ్ నేమ్ వచ్చేలా బిహేవ్ చేస్తే లైట్ తీసుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో..అటు పార్టీ పరంగా తన అవసరం ఉన్న దగ్గర అన్నీ తానై మాట్లాడుతున్నారు. నిధుల కోసం కేంద్ర పెద్దలను కలిసి విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు.మంగళగిరి ఎమ్మెల్యే. ప్రభుత్వంలో కీలక శాఖకు మంత్రి. అక్కడి వరకే పరిమితం కావడం లేదు మినిస్టర్ నారా లోకేశ్. అలా అని మిగతా మంత్రుల శాఖల్లో వేలు పెట్టడం లేదు. డామినేషన్ చూపించట్లేదు. హడావుడి, హంగామా అసలే లేదు. ఆ మధ్య ఢిల్లీ వెళ్లి వరుస పెట్టి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిధులు, పెట్టుబడుల కోసం ఏపీ ప్రభుత్వం తరపున ప్రయత్నాలు చేస్తున్నారు లోకేశ్. బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రులు కూడా చంద్రబాబు వారసుడిగా, ఏపీ మంత్రిగా లోకేశ్ మంచి ప్రయారిటీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది.ప్రధాని మోదీ విశాఖ పర్యటనలోనూ లోకేశ్తో సెపరేటుగా మాట్లాడారు. ఢిల్లీకి వచ్చి తనను కలవాలంటూ అపాయింట్మెంట్ కూడా ఇచ్చారు. తాజా ప్రెస్మీట్తో మరోసారి లోకేశ్ తన మార్క్ చూపించారు. ఏపీ ప్రభుత్వం తరపున కీలక అంశాలపై చంద్రబాబు తప్ప ఎవరు మాట్లాడినా..ప్రభుత్వం స్టాండ్ ఏంటో అంత క్లారిటీ ఉండకపోవచ్చు. బట్ లోకేశ్ కామెంట్స్తో కాళేశ్వరం టు బనకచర్లతో..వైసీపీకి సంబంధించిన అంశాలపై కూడా క్లారిటీ ఇచ్చేశారు. దీంతో చంద్రబాబు తర్వాత లోకేశ్..ఇక పార్టీలో ప్రభుత్వంలో అంతా చిన్నబాబే అంటూ మరోసారి ప్రచారం

# షర్మిళకు చెక్ ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్స్

**విజయవాడ :** ఏపీ పై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి పెట్టిందా? రాష్ట్రంలో పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతోందా? షర్మిలను ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బ తీయాలని భావిస్తున్నారా? వైసీపీని బలహీనపరిచి ఆ స్థానంలోకి రావాలని కాంగ్రెస్ చూస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఇకనుంచి సీనియర్ల సేవలను వినియోగించుకుని పార్టీని బలోపేతం చేయాలని వైసిపి హై కమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పార్టీకి ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు రావడంతో పాటు ఓ పాతికమంది సీనియర్లతో జంబో కమిటీని ఏర్పాటు చేశారు. షర్మిల సేవలను విస్తృతంగా వాడుకోవడం ద్వారా.. ఆమెను ఈ నాలుగేళ్ల పాటు ప్రజల్లో ఉంచడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉంది. తద్వారా ఏపీలో కాంగ్రెస్ బలం పెంచాలని భావిస్తోంది.ఎన్నికలకు ముందు పిసిసి చీఫ్ గా బాధ్యతలు స్వీకరించారు షర్మిల. ఆమె సీనియర్లను కలుపుకొని వెళ్లడం లేదన్న విమర్శ ఉంది. అదే సమయంలో సీనియర్లు సైతం ఆమెకు సహకారం అందించడం లేదన్న ఆరోపణ కూడా ఉంది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏపీ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చింది. పిసిసి చీఫ్ గా షర్మిలను కొనసాగిస్తూనే.. వర్కింగ్ ప్రెసిడెంట్గా కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీలను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఓ 25 మందితో కూడిన పొలిటికల్ అడ్వైజరీ కమిటీని కూడా నియమించింది కాంగ్రెస్. వారిని కలుపుకొని ముందుకెళ్లాలని పిసిసి చీఫ్ నకు ఆదేశించింది హై కమాండ్.కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీలో ఓ 25 మందికి చోటు దక్కింది. ఈ కమిటీకి చైర్మన్గా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణికం ఠాగూర్ ఉంటారు.



పిసిసి అధ్యక్షురాలు షర్మిల, పిసిసి మాజీ చీఫ్ రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, కేంద్ర మాజీ మంత్రులు పల్లంరాజు, చింతా మోహన్, జెడి శీలం, కిల్లి కృపారాణి వంటి వారికి చోటు కల్పించారు. వీరితో పాటు కేవీపీ రామచంద్రరావు, జిబి హర్ష కుమార్, తులసి రెడ్డి వంటి సీనియర్లు కూడా ఈ కమిటీలో ఉంటారు. షర్మిలను ముందు పెట్టి పార్టీని నడిపించే బాధ్యత వీరికి అప్పగించనున్నారు. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీలో విధానపరమైన నిర్ణయాలు ఈ కమిటీ తీసుకొనుంది.షర్మిల నాయకత్వ బాధ్యతలు మారుస్తారని అంతా ప్రచారం నడిచింది. అయితే అందులో ఎంత మాత్రం నిజం లేదని తేలిపోయింది. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. అయితే ఆ పార్టీ నుంచి చాలా మంది నేతలు బయటకు వెళ్లిపోయారు. అవకాశం లేని చాలా మంది నేతలు అదే పార్టీలో కొనసాగుతున్నారు. వారంతా సైలెంట్ గా ఉన్నారు. అందుకే షర్మిల కు సహకారం అందించి పార్టీని బలోపేతం చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.. ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు చూస్తారన్నది ఒక అంచనా. అందుకే ఉత్తరాంధ్రకు చెందిన ఓ మాజీ మంత్రి, రాయలసీమ ప్రాంతానికి చెందిన ఓ బలమైన వ్యక్తిని పార్టీలోకి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. అయితే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీలో ఉన్న బలమైన నేతలు కొంతమందిని కాంగ్రెస్లోకి రప్పించగలిగితే మాత్రం.. ఆ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం. కానీ ఆ ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

## పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతం

-మొదటిపేజీ తరువాయి

పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. త్రేతాయుగంలో కుండలినీ నగరంలో నివసించిన చారుమతి అనే భక్తురాలు వరలక్ష్మీ నోము ఆచరించి పొందిన ఫల ప్రదాన్ని ఈ సందర్భంగా వివరించారు. సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి ప్రీతితో తిరుచానూరులో శ్రీ పద్మావతీ అమ్మవారు అవతరించారని, వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలకు సత్సంతానం, దీర్ఘమాంగల్యసౌఖ్యం, సిరిసంపదలు, ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం వంటి ఎన్నో మహాఫలాలు కలుగుతాయని పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. తరువాత 12 రకాల వివిధ నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. అనంతరం మహా మంగళ హారతితో వరలక్ష్మీ వ్రతం ముగిసింది. ఈ సందర్భంగా టిటిడి ఈవో జె.శ్యామల రావు మీడియాతో మాట్లాడుతూ, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు చెప్పారు.

ఆలయానికి వచ్చిన ప్రతి భక్తుడికి అమ్మవారి ప్రసాదాలు అందించేలా చర్యలు చేపట్టామన్నారు.

మహిళలు పెద్ద సంఖ్యలో వ్రతంలో పాల్గొన్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూలైన్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ, తదితర ఏర్పాట్లు చేశామన్నారు. వరలక్ష్మీ వ్రతాన్ని భక్తులు వీక్షించేలా ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందించామన్నారు.

స్వర్ణరథోత్సవం

వరలక్ష్మీ వ్రతం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి బోర్డు సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మీ, జి.భానుప్రకాశ్ రెడ్డి, టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ దివాకర్ రెడ్డి, జేఈవోవీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ,

ఆలయ డెప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, హెడిపిపి సెక్రటరీ శ్రీరాం రఘునాథ్,

విజివోలు సురేంద్ర, రాంకుమార్ , ఏఈఓ దేవరాజులు, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ రమేష్, శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైసీపీకి, వైఎస్సార్కు సంబంధం లేదు..

-మొదటిపేజీ తరువాయి

జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన ప్రజా నాయకుడని కీర్తించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర అని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఈ దేశానికి దిశా నిర్దేశం వైఎస్సార్ అని పేర్కొన్నారు. ప్రజాక్షేమమే పరమావధిగా చివరి దాకా పరితపించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పుకొచ్చారు. ఇంతటి ప్రజాభిమానం కలిగిన గొప్పనాయకుడిని నీచ రాజకీయాలు చేసే వారితో కలిపి ఆపాదిస్తారా.. అని షర్మిలా మండిపడ్డారు.ఆయన విగ్రహాల మీద కక్ష రాజకీయాలు చేస్తారా అని ప్రశ్నించారు. నందిగామ గాంధీ సెంటర్లో మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మహానేత వైఎస్సార్ మరణం తర్వాత నాటి ప్రభుత్వం అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని షర్మిలా గుర్తు చేశారు. వైఎస్సార్ విగ్రహం చుట్టూ వైసీపీ అక్రమంగా వేసుకున్న సెట్టింగులు తొలగించుకోమని సూచించారు. కానీ ఇదే సాకుగా చూపి వైఎస్సార్ విగ్రహాల మీద చేయివేస్తే.. చూస్తూ ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. వైసీపీకి వైఎస్సార్ విగ్రహాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. తొలగించిన చోట వెంటనే వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని.. కూటమి ప్రభుత్వాన్ని షర్మిలా డిమాండ్ చేశారు.

## మాజీ సైనికుడి భూ వివాదంపై విచారణ జరిపించండి

-మొదటిపేజీ తరువాయి

స్వాధీనం వంటి వివాదాస్పద ఘటనల పట్ల తీవ్ర ఆందోళన చెందిన విషయాన్ని లేఖలో రాశాను. మీడియా ద్వారా ఈ వ్యవహారాలు ప్రస్తుతం మీ దృష్టికి వచ్చాయి. వాటిలో కొన్ని ముఖ్యమైన ఆధారాలనూ ఈ లేఖకు జత చేశాను. ఆయా భూములు స్వాధీనపరచడం, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, సీనియర్ అధికారులు, రాజకీయ నేతల ప్రమేయం వంటి అంశాల్లో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. రెవెన్యూ శాఖలో ముఖ్య కార్యదర్శి స్థాయిలోనూ ఇందులో ప్రమేయం ఉందన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా ఈ విషయంపై న్యాయ విచారణ అవసరమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై తక్షణ చర్యలు తీసుకుని, నిష్పక్షపాతమైన విచారణ ద్వారా వాస్తవాలను వెలికి తీయాలి. ప్రజల్లో పరిపాలనపై విశ్వాసం పునరుద్ధరించడానికి కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. భూ కబ్జాదారులు, తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి' అని ఆ లేఖలో బొత్స కోరారు.

## ఆ ఐదుగురిపైనే భారమంతా

-మొదటిపేజీ తరువాయి

ఆ జిల్లాల్లో పార్టీ బాధ్యతలను అధ్యక్షుడితో కలిసి పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన జక్కంపూడి రాజా కొనసాగుతున్నారు. ఈయన మాజీ ఎమ్మెల్యే కూడా.

అన్నం రెడ్డి అదీప్ రాజుకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి బాధ్యతలు అప్పగించారు.

కారుమూరి సునీల్ కుమార్ కు కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల బాధ్యతలు అప్పగించారు. పేర్ని కిట్టుకు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల బాధ్యతలు ఇచ్చారు. భూమన అభినయ రెడ్డికి ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల బాధ్యతలు ఇచ్చారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వైయస్సార్ కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల బాధ్యతలను కేటాయించారు

# వైజాగ్‌లో పేకాట క్వీన్స్

**విశాఖపట్టణం :** కాలం మారిపోయింది. ఎన్నో రకాల రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయి. ముఖ్యంగా మానవ తప్పిదాలు పెరుగుతున్నాయి. జూదమాటలతో పాటు వ్యసనాల బారిన ఎక్కువ మంది పడుతున్నారు. అయితే ఇప్పుడు మహిళలు కూడా వ్యసనాల బారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖపట్నంలోజూదం ఆడుతూ ఆరుగురు మహిళలు పోలీసులకు పట్టుబడటం విశేషం. ఇప్పటివరకు పురుషులే జూద మాటలు ఆడడం చూస్తుంటాం. కానీ ఇప్పుడు మహిళలు సైతం అనుసరించడం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఓ భర్త, ఇంట్లో భార్య రోజూ బయటకు వెళ్లి రావడాన్ని గమనిస్తూ, పేకాట ఆడుతోందని అనుమానంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మొదట్లో స్థానిక పోలీసు స్టేషన్లో అతని ఫిర్యాదును పట్టించుకోకపోయినా, పైఅధికారి స్థాయిలో చెప్పడంతో వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. చివరకు పోలీసుల దాడిలో అసలు గుట్టు వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన వారు ఎవరూ ఊహించని విధంగా మహిళలు కావటం, అంతా ఒకే ప్రాంతంలో కూర్చుని పేకాట ఆడుతుండటం స్థానికులను ఆశ్చర్యకితులను చేసింది. గుట్టు చప్పుడు కాకుండా? గుట్టు రట్టు విశాఖలోని ఒక నివాస భవనం పేకాట 'అడ్డా'గా మారింది. నిత్యం పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలు లలిత నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో రొటీన్గా జూదంలో మునిగిపోయారు. అయితే మామూలుగా ఎవరికీ అనుమానం రాకుండా వ్యవహరిస్తూ వస్తుండగా, భర్త తన భార్యపై పెట్టిన అనుమానం పోలీసులకు ఫిర్యాదుగా మారింది. టాస్క్ ఫోర్స్ రంగంలోకి.. ఆరుగురు మహిళలు అదుపులోకి భర్త ఫిర్యాదు తర్వాత నగరంలోని టాస్క్ ఫోర్స్ పోలీసులు సీక్రెట్గా సమాచారం సేకరించి, లలిత నగర్లో ఆ ఇంటిపై దాడి చేశారు. సరిగ్గా అందరూ ఆటలో ఉండగా.. పోలీసులు అక్కడికి చేరుకొని ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.22,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు, దర్యాప్తు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటివరకు ఆ మహిళల వివరాలు సేకరించి, స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అంతే కాకుండా, ఈ గృహం ఎవరిది? ఇలాంటివే ఇంకెన్ని ఉన్నాయన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. పట్టుబడిన మహిళలు సంతానంతో ఉన్న గృహిణులు కావటం, ఆర్థిక అవసరాలు లేదా మోజు కారణంగా ఇలా జరిగిందా అన్నదానిపై పోలీసులు ఆరా

# ఉద్యానవన పంటల అభివృద్ధికి ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలి

**– న్యూఢిల్లీలో నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..**

**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 08 :** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ శుక్రవారం న్యూఢిల్లీలో నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ (NHB) మేనేజింగ్ డైరెక్టర్ ప్రియారంజన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమగ్ర ఉద్యానవన అభివృద్ధి మిషన్ (MIDH) కింద అనంతపురం జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించి, వీటిని వేగవంతం చేయాలని సూచించారు. ఈ చర్చలో భాగంగా గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానవన నిధులను సక్రమంగా వినియోగించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం రూ.505 కోట్లలో సుమారు రూ. 300 కోట్లు విడుదల చేయకపోయిన విషయాన్ని అధికారులు వెల్లడించగా, ఇది సరికాదని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కుప్పంలో ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఈ) ను అనుసరించి, చిత్తూరు జిల్లా కుప్పం, పల్నాడు, అరకు ప్రాంతాల్లో కొత్తగా సిఓఈలు ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం ఇచ్చారు.– ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో అరటి, పప్పాయ, చీనీ, దానిమ్మ, జామ, సపోటా, టమాటో వంటి ఉద్యానవన పంటల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని ఎంపీ అధికారులను కోరారు. అంతేకాకుండా, రైతులకు అవసరమైన కోల్డ్ స్టోరేజీలు, పోస్ట్ హార్వెస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు వంటి పెండింగ్ ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని, తద్వారా రైతులకు మార్కెట్ లింకేజీలు మరియు విలువ జోడింపు అవకాశాలు కల్పించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.రైతుల అభ్యున్నతి మరియు ఉద్యానవన రంగ అభివృద్ధి పట్ల




ప్రభుత్వం నిబద్ధతతో ఉండాలని, అనంతపురం జిల్లా ఉద్యానవన రంగంలో ముందంజ వేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ స్పష్టంచేశారు.

# రికార్డు స్థాయిలో..హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేశాం

**- : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**

**- : వజ్రకరూరు మండలం రాగులపాడు వద్దనున్న పంప్ హౌస్ ను పరిశీలించిన మంత్రి..**





**అంకుశం న్యూస్ అనంతపురం, ఆగస్టు 08 :** గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోరికార్డు స్థాయిలో.. కేవలం 100 రోజుల్లో.. ఎంతో శ్రమకోర్చి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేశామని రాష్ట్ర ఆర్థిక %ఁ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు వద్ద ఉన్న పంప్ హౌస్ ను మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు.

ఈ సందర్భంగా పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద ప్రతిరోజు 8 నుంచి 10 పంపుల వరకు పనిచేస్తున్నాయన్నారు. వర్షాలు ఎక్కువ వచ్చిన రోజున కంట్రోల్ కోసం తగ్గించడం, తర్వాత వెంటనే పది పంపులకు పెంచడం, ఈ రకంగా మైంటైన్ చేస్తున్నారన్నారు. రికార్డు స్థాయిలో మొదటి సంవత్సరంలోనే, కేవలం 100 రోజులు లక్ష్యం పెట్టుకుని ఒకే దగ్గర, ఉరవకొండ ప్రాంతంలోనే దాదాపు రెండు 270 ఎక్సవేటర్లు ఒక కాంట్రాక్టర్ తో, దాదాపు అంతే స్థాయిలో రెండవ కాంట్రాక్టర్ తో పనిచేయించడంతో ఈరోజు హంద్రీనీవా కాలువ నీటి సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకోగలిగామన్నారు. ఆ తర్వాత డిస్ట్రిబ్యూటర్లను ఏం చేయాలి, పిల్ల కాలువలకు నీరు ఎలా తీసుకువెళ్లాలి అనేది ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ఎంతో కష్టమైనా కూడా, ఆర్థిక ఇబ్బందులు ఉన్న నేపథ్యంలో తాము ఎప్పుడూ కష్టం అనుకోలేదని, ఇష్టపడి చేసిన పనిగా భావిస్తున్నామన్నారు. జిల్లా రైతులకు ఒక నమ్మకాన్ని ఇచ్చే నీళ్లను చూస్తే మాకు చాలా ఆనందంగా ఉందని, ఇదే రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి హంద్రీనీవా మీద ఉన్న అన్ని ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి మమ్మల్ని గెలిపించిన జిల్లా రైతాంగం రుణం తీర్చుకుంటామన్నారు. జగన్ మోహన్ రెడ్డి 2019లో ఉరవకొండ జలదీక్షకు వచ్చి మూడు నెలల్లో హంద్రీనీవా పనులు ప్రారంభిస్తామని చెప్పి ఐదు నెలల్లో గంప మన్ను తీయలేదని, అయితే ఇవాళ మీరు చూస్తున్నారని ఒక సంవత్సరంలో తాము పని చేయగలిగామన్నారు. తమకు రైతులు, జిల్లా పట్ల నిబద్ధత, చిత్తశుద్ధి ఉందని, వారు కేవలం మాటలు చెప్తే, మాకు అప్పుల సంసారాన్ని ఇచ్చినా సరే మేము ఎంతో శ్రమకోర్చి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేశామన్నారు. రైతుల నమ్మకాన్ని వమ్ము కానీయకుండా పనిచేస్తామని తెలియజేస్తున్నామన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా వస్తున్న నీటితో పీఏబీఆర్ డ్యాంను నింపుతున్నామని, మొత్తం జిల్లాకు నీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బీసీలపై జరిగే దాడులకు సమాధానం చెప్పాలి

**– చట్టసభ లలో బిసి లకు 44%శాతం రిజర్వేషన్ కోసం కేంద్రం మీద ఒత్తిడి తీసుకో రండి..**

**– డా. పోతుల నాగరాజు డిమాండ్!**



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 8:** రాష్ట్రములో ఒకరి మీద ఒకరు ఆధిపత్యం కోసం ప్రభుత్వంను, పోలీసులను, రాజకీయ పార్టీ లను అడ్డు పెట్టు కొని బిసి ల మీద భౌతిక దాడి చేస్తున్నారు. ఇలాంటి దాడులు మంచిది కాదు. దీనికి చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలనిపులివెందుల స్థానిక జెడ్పిటిసి ఎన్ని కలలో రెండు పార్టీ లు తమ రాజకీయా ల కోసం బిసిలను బలి చేస్తున్నారు. పోతుల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు నిజంగా రాజకీయాలలో బలహీన వర్గాలకు న్యాయం చేయాలని చిత్త శుద్ధి ఉంటే తెలంగాణ ముఖ్యమంత్రి గారి డిమాండ్ కు మద్దతు ఇవ్వండి. BC లకు ఆంధ్రప్రదేశ్ లో 44% శాతం రిజర్వేషన్ల ను మేము కూడా అమలు చేస్తున్నాము అని రెండు పార్టీ లు ప్రకటించండి. అంతే మీ పార్టీ అధికారం లోకి రావడానికి మీరు ముఖ్యమంత్రి కావడానికి బిసి లను బలి పశువులు చేయకండి అని పోతుల నాగరాజు కోరారుఆ పార్టీ లలో ఉన్న బిసి ప్రజాప్రతినిధులారా గళం విప్పండి 56% శాతం ఉన్న బీసీ లకు జరుగుతున్న అన్యాయం పైన,వివక్ష పైన,దోపిడి పైన,అవమానాల పైన, కోల్పోయిన హక్కుల పైన, కనీసం నోరు మెధపండి. న్యాయ బద్ద మైన, చట్ట బద్ద మైన, రాజ్యాంగ బద్ద మైన రిజర్వేషన్ సాధన కోసం బిసి నోరు విప్పండి.అంతే కానీ ఆ పార్టీ లకు బానిసలుగా పని చేయవద్దు. ఆత్మగౌరవము కోసం పని చేయండి, బిసి లకు రాజ్యాధికారం కోసం కృషి చేయండి. అని పోతుల నాగరాజు కోరారు

## నాకు, పార్టీకి చెడ్డ పేరు తెచ్చే వారి భరతం పడతా

**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 8 :**తెలుగుదేశం పార్టీకి, నాకు చెడ్డ పేరు రావడానికి ఎన్నికలలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన ఒక నాయకుడు ఇప్పటికీ కుట్రలు పన్నుతున్నారని, అలాంటి వారి భరతం పడతానని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు... నగర అభివృద్ధి కోసం ఓర్పుతో ఉన్నానని... ఓర్పును చేతగానితనంగా భావిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు... సాయి నగర్ లో ఎమ్మెల్యే అనుచరులు కబ్జాకు ప్రయత్నించారని మహిళను కారులో ఎక్కించుకొని వచ్చి ఒక నాయకుని చెంచా ప్రెస్ మీట్ లో చెప్పించాడని ఆయన ఆరోపించారు... టిడిపి కార్యాలయాలపై దాడులు చేసే నీచ సంస్కృతి కలిగిన ఆ నాయకుడు చెప్పిన మాటలు విని, తాము చెప్పామని... స్టేషన్ కు స్వయంగా బాధితులే వెళ్లి చెప్పిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు... నగరంలో తనకు చెడ్డ పేరు రావడానికి నా పేరుతో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే స్వయంగా కార్యాలయానికి నా వచ్చి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు... తన పేరు ఎవరు




ఉపయోగించుకొని కబ్జాలకు పాల్పడాలని ప్రయత్నించిన కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు... ఎమ్మెల్యే నైనా తనకు, టిడిపి పార్టీకి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తించే వారిని గుర్తించి, ప్రజలను జాగృతం చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు..

## అనపర్తి లక్ష్మీ గుడికి పోటెత్తిన మహిళా భక్తులు

**– మహాలక్ష్మి అమ్మవారు వరలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమివ్వగా తరించిన భక్తులు**

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 08:** శ్రావణ మాసం అనగానే మహిళలు ఎంతో ప్రాముఖ్యత నిచ్చే మాసం అని చెప్పుకోవచ్చు ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నాలుగు శుక్రవారం వారాలు రావడం ఈసంవత్సరం ఐదు శుక్రవారాలు రావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. మొదటివారం,రెండవవారం పెద్దగా ఎవరూ ఆచరించకపోవడంతో పౌర్ణమి ముందు వచ్చిన శ్రావణశుక్రవారం కావడం తో మూడవ వారంలో తాకిడి ఎక్కువగానేఉంది. శ్రావణ మాసం పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా అనపర్తి శాంతిపురంలోని శ్రీ గణపతి శ్రీ సరస్వతి సహిత మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు తో పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారు వరలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకుడు రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించు కునగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం లక్ష్మీదేవి గుడి కమిటి తీర్థప్రసాదాలు అందజేశారు.



## సామూహిక వరలక్ష్మీ వ్రతం



**అంకుశం న్యూస్ కర్నూల్ ఆగస్టు 8:** కర్నూలు జిల్లా కర్నూలు నగరంలో సామూహిక వరలక్ష్మి వ్రతం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈరోజు విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో, నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ, కర్నూలు. సామూహిక వరలక్ష్మీ వ్రతం శ్రీ భరతమాత ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం, శ్రీ గుణంపల్లి నారాయణమ్మ ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం శిక్షణ పొందే మాతృమూర్తులతో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రంగం సునీత, కుమారి ధూపం సంఘవి, సువర్ణ,లలిత, శిరీష, మంజు, కవిత, పుష్ప, మహాలక్ష్మి, మహేశ్వరి, నాగమణి, సావిత్రి, విజయ్ కుమారి, రాఘవి, ప్రసన్న, శ్రీలత, అన్నపూర్ణ, రాజేశ్వరి, పద్మజ, నాగమహేశ్వరి, స్వప్న, T.శిరీష స్వరూప, స్వాతి, శ్రీలత, సుస్మిత, శేషమ్మ,తదితరులు మాతృమూర్తులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గూడ సుబ్రహ్మణ్యం, ఈపూరి నాగరాజు, శివకోటి చంద్రశేఖర్, ఉపేంద్ర నాయక్ విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు సహకరించారు.

## గ్రీన్ హైడ్రోజన్ నౌకల దిశగా భారత్ తొలి అడుగు

**– కేంద్ర నౌకాశ్రయాలు, నౌకాయాన, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడి**

**– గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత నౌకల అభివృద్ధి పై ప్రశ్నించిన ఎంపీ కేశినేని శివనాథ్**



**అంకుశం ప్రతినిధి అమరావతి ఆగస్ట్ 8:** గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత నౌకల అభివృద్ధిలో దేశం ముందడుగు వేసింది. పర్యావరణానికి అనుకూలంగా, నావిక రవాణా రంగాన్ని నూతన దిశలో తీసుకెళ్లే లక్ష్యంతో హైడ్రోజన్ ఇంధనాన్ని వినియోగించే నౌకలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని కేంద్ర నౌకాశ్రయాలు, నౌకాయాన, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. లోక్ సభలో శుక్రవారం గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత నౌకల అభివృద్ధి పై కేంద్ర నౌకాశ్రయాలు, నౌకాయాన, జలమార్గాల మంత్రిత్వ శాఖను ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నించగా ఆ శాఖ కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ లిఖిత పూర్వకంగా బదులిచ్చారు. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తిగా హైడ్రోజన్ ఇంధన కణాలతో నడిచే విధంగా కోచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ , మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ సంస్థలు చెరో ఒక నౌకను నిర్మిస్తున్నాయని కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. ఈ ప్రయత్నాలను మరింత వేగవంతం చేయడానికై కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కింద 2025%–%26 వరకు రూ.115 కోట్ల బడ్జెట్‌ను కేటాయించిందన్నారు.. ఈ నిధులను నౌకల రూపకల్పన, సాంకేతిక పరీక్షలు, ప్రయోగాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు వినియోగిస్తారని పేర్కొన్నారు. హైడ్రోజన్ ఆధారిత నౌకల అభివృద్ధి రెండు దశలుగా జరుగుతోందని, ఒకదశలో ఇప్పటికే ఉన్న నౌకలను గ్రీన్ హైడ్రోజన్‌తో నడిచేలా మారుస్తారని, మరోదశలో ముఖ్యమైన నౌకాశ్రయాలలో హైడ్రోజన్ ఇంధనం నింపే సదుపాయాలను అభివృద్ధి చేస్తారని తెలియపర్చారు. ఇందుకోసం షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వి.ఓ.చిదంబరనార్ పోర్ట్ అథారిటీ వంటి సంస్థలను అమలు సంస్థలుగా నియమించారు. VOCPA ఇప్పటికే 750 క్యూబిక్ మీటర్ల సామర్థ్యంతో అదేవిధంగా దీన్‌దయాళ్ పోర్ట్, పరాదీప్ పోర్ట్ మరియు తూతుకుడి పోర్ట్ లను హైడ్రోజన్ హబ్‌లుగా అభివృద్ధి చేసే ప్రణాళికను కేంద్రం రూపొందించింది.

## దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

**– విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కన్నయ్య**



**అంకుశం న్యూస్ ప్రకాశం ఆగస్టు 8:** ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణము లోని కాశిరెడ్డి నాయన ఆశ్రమమునందు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం దుస్సాలువాతో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కన్నయ్యని ఘనంగా సత్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు మాట్లాడుతూ మొట్టమొదటి స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విదేశీయుల మీద తిరగబడి వెంటబడి తరిమి తరిమి కొట్టి దొరికిన వాడిని దొరికినట్టు ఆనాడు నరికాడని చిత్రహింసలు పెట్టాడని చరిత్ర చెప్తా ఉందన్నారు అలాగే స్వాతంత్ర్యోద్యమానికి ముందు పది సంవత్సరాల ముందుగానే ఆంగ్లేయుల మీద తిరగబడి గడగడలాడించిన వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డిఅని తెలియజేశారు అటువంటి గొప్ప ధైర్యశాలి యోధుడు మగధీరుడు వీరుడు వీర సింహం అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని ప్రస్తుత పాలకులు పక్కన పెట్టారు అని చెప్పుకోవడానికి ఏమాత్రం కూడా సంకోసించాల్సిన అవసరం లేదన్నారు ఇప్పటికైనా ప్రస్తుత పాలకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గొప్పతనాన్ని ఆయన చేసిన త్యాగాన్ని ఆయన అర్పించిన బలిదానాన్ని గుర్తించి ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు ఎక్కడ పడిన అక్కడ వినిపించేలా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ లీడర్స్ పంట శివమల్లారెడ్డి,మురళి, సమరసత సేవా ఫౌండేషన్ ప్రచారకులు మంత్రు నాయక్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ యువాచార్య విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# 76 ఓపెన్ డ్రింకింగ్ కేసులు...
# 44 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు

## జిల్లాలో డ్రంకన్ డ్రైవ్ & ఓపెన్ డ్రింకింగ్ లపై కొనసాగుతోన్న స్పెషల్ డ్రైవ్
### - జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 8:** జిల్లాలో పోలీసులు 76 ఓపెన్ డ్రింకింగ్ కేసులు... 44 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు... బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేస్తూ ఆయా పోలీసులు స్పెషల్ డ్రైవ్ కొనసాగిస్తున్నారన్నారు.

**గడచిన 24 గంటల్లో రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై 626 ఎం.వి కేసుల నమోదు**

.గడచిన 24 గంటల్లో రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై జిల్లాలో 626 ఎం.వి కేసుల నమోదు చేశారు. రూ.2,27,046/- ఫైన్స్ వేసాము అని. జిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు జిల్లాలో ఉన్న 42 పోలీసు స్టేషన్ల పరిధిల్లో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టారు.

**రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించండి**

రోడ్డు భద్రతా నిబంధలలో భాగంగా... వాహన చోదకుల వద్ద డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ... ఫోర్ వీలర్ డ్రైవర్లు సీటు బెల్టు ధరించాలి. ఓవర్లోడ్ తో వెళ్లరాదు. మద్యం సేవించి వాహనం నడుపరాదు. ఒన్ వేలలో వెళ్లరాదు. నో పార్కింగ్ ప్రదేశములలో పార్కింగ్ చేయరాదు. వాహనాలలో అధిక శబ్దంతో కూడిన టేపు రికార్డ్ , తదితరాలు ఉపయోగించరాదు. అధిక వేగంతో వెళ్లరాదు. అని జిల్లా ఎస్పీ జగదీష్ సూచించారు నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయరాదు. ద్విచక్ర వాహనాలపై ఇద్దరుకు మించి ప్రయాణించరాదు. ముఖ్యంగా... ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకెళ్లరాదు. వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడరాదు. మలుపులు తిరిగేటప్పుడు తప్పనిసరిగా సిగ్నల్ ఇవ్వవలెను. అని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారుజిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ పి జగదీష్ విజ్ఞప్తి చేశారు.

# హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ పనులను పరిశీలన




### - జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్

**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి-ఆగస్టు,8:-** శ్రీ సత్యసాయి జిల్లాలో జరుగుతున్న హంద్రీనీవా సుజల స్రవంతి కాల్వపనులను జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ నందు యుద్ధ ప్రాతిపదికన జరుగుచున్న పనులను శుక్రవారం పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ప్యాకేజి -4 లోని సొరంగం (km 358.000 to km 360.100) చివరి భాగం నందు జరుగు పనులను పరిశీలించి శరవేగంగా పనులను పూర్తిచేయమని అధికారులను ఆదేశించడం జరిగినది. సొరంగం లోపలికి సుమారుగా 600మీ. మేరకు వెళ్లి పనులను పరిసీలించడం జరిగినది. ఈ సందర్భం లో ఎంత మేరకు మట్టి పని, SFRC మరియు లైనింగ్ పనులు జరిగినదని అధికారులను అడిగి తెలుసుకోన్నారు. కాలువ యొక్క వివరములు తెలుసుకొని క్రిందకు అనగా పుంగనూరు బ్రాంచ్ కాలువ మరియు కుప్పం బ్రాంచ్ కాలువ కు నీరు పంపుటకు సిద్ధంగా ఉండమని ఆజ్ఞాపించారు. అంతేకాకుండా SE APSPDCL వారిని కాలువ లోని మరియు కాలువ గట్టున ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించమని ఆదేశించారు. పై చెప్పిన పనులు ఆగష్టు -15 లోపల పూర్తి చేయాలని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమం లో HNSS SE ఎ .రాజా స్వరూప్ కుమార్ , HNSS EE S. మురళి APSPDCL SEEE గారు, ఇరిగేషన్ అధికారులు మరియు BSR ఏజెన్సీ డైరెక్టర్ జి. పూర్ణ ప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ ఏఈ సంపత్ కుమార్, తదితరులు పాల్గొనడం జరిగినది.


# ప్రభుత్వ అనుమతితో ప్రజల మనోభావాల తగ్గట్టు శివాలయం విగ్రహ ప్రతిష్ఠ చేయిస్తాం-ఎమ్మెల్యే నల్లమిల్లి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 08:** అనపర్తి శివారు కొత్తూరుపేటలో ఏదైతే ప్రధాన మంత్రి ఆవాస యోజన క్రింద కాలనీ నిర్మాణం కావడం జరిగింది. గతంలో నల్లమిల్లి మూలారెడ్డి శాసనసభ్యులుగా ఉండగా ఇక్కడ 38 ఎకరాలను సేకరించడం జరిగింది. దానిలో గత ప్రభుత్వ వైయస్సార్ హాయంలో ఇక్కడ ప్రధాన మంత్రి ఆవాసం యోజన క్రింద ఇంటి నిర్మాణాలు చేయడంలో ఏదైతే ఇక్కడ స్థానికులు కొంతమంది అవకతవకలు చేయడం జరిగింది.ముఖ్యంగా గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వానికి చెందిన స్థలాలను ఆక్రమించుకోవడం, అదే విధంగా పక్క రైతుల స్థలాలను ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడం జరిగింది. ఈ సమస్యలతో పాటు ముఖ్యంగా శివాలయం నిర్మాణం కూడా స్టార్ట్ చేయడం జరిగింది.ఏదైతే పట్టా భూమి ఉందో ఆ భూమిలో కేటాయించిన స్థలంలో ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేయడం జరిగింది. ఆ నిర్మాణాన్ని ఏదైతే రీసర్వే జరుగుతున్న పరిస్థితులో దానిని గుర్తించడం ఈ శివాలయం ఈరోజు అధికారులతో పరిశీలన చేయడం జరిగిందని నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలంలో నిర్మాణం చేశారు. ఇక్కడ కాలనీ వాసులు అందరూ అభిప్రాయాలను గౌరవించి ఇవాళ అది ప్రభుత్వం ద్వారా అనుమతి ఇప్పించి, ఆ శివాలయాన్ని ప్రతిష్ట చేసి, వారి అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలి అనే ఉద్దేశంతో ఇవాళ ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులందరూ కలిసి ఇక్కడికి రావడం జరిగింది.ముఖ్యంగా ఏదైనా ఆలయంల,విగ్రహం ఏర్పాటు చేసిన తరువాత దానిపైన ఎవరి పేరునైనా గాని, చిత్రపటం గాని ఉండడటం సాంప్రదాయానికి విరుద్ధం.అందరం ధర్మాన్ని ధర్మంగా చూడాలి అది తెలిసో తెలియకో ఒక అపచారం జరిగింది. దాన్ని సరిచేసి,తొందర్లోనే విగ్రహ ప్రతిష్ట చేయడం కోసం ప్రభుత్వానికి అనుమతుల కోసం పంపించడం జరుగుతుంది. అనుమతులు రాగానే విగ్రహాల ప్రతిష్ట చేసి గ్రామ ప్రజల కోరిక మేరకు, గ్రామ వాసులు కోరుకున్న రోజు దీనిని ప్రారంభించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మరి ఇక్కడికి వచ్చినప్పుడు గ్రామస్తులు, మహిళలు అనేక సమస్యలను వారు ప్రస్తావించడం జరిగింది. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ ఒక ఇద్దరు కాంట్రాక్టర్లు, ఇద్దరు కూడా స్థానిక ప్రజాప్రతినిధులే వారిద్దరూ కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి ఇక్కడ లబ్ధిదారులను తీవ్రంగా దోచుకోవడం జరిగింది. ముఖ్యంగా ఏదైతే పునాదుల పేరుతో పునాదులు నిర్మించాలని పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి దాదాపుగా మూడు - నాలుగు కోట్ల రూపాయల స్కాం కు పాల్పడ్డారు.తర్వాత వాళ్ళ ఇంటి నిర్మాణాల కాంట్రాక్టు ప్రజా ప్రతినిధుల ద్వారా చేయడం కోసం ఉపక్రమించడం, మరో పక్క వాళ్ళందరి పట్టాలను డాక్యుమెంట్లను వాళ్ళ దగ్గర పెట్టుకుని వీళ్ళకి అధిక వడ్డీకి ఇవ్వడం జరిగిOదన్నారు.. ఇటువంటి అనేక కార్యక్రమాలను కాలనీవాసుల బలహీనతలను వారికి ఆర్థిక రూపంలో ప్రయోజనం చేకూర్చుకోవడం జరిగింది. ఇప్పుడు వాళ్లందరూ కూడా ఈ విషయాలని బహిర్గతం చేయడం జరుగుతుంది. మరి అంత దుర్మార్గంగా వర్గాల సముదాయలు కూడా అనేక



అవకతవకలకు పాల్పడి ఇబ్బంది పెట్టి, వాళ్లకు వచ్చే లక్ష 80 వేల రూపాయలను కూడా దానిలో వీళ్ళు కమిషన్లు తీసుకుని ఇంటి పునాదుల నిర్మాణంలో పెద్ద ఎత్తున కమిషన్లు తీసుకుంటుంటే మరి ఆరోజున నాయకుడు ఏం చేస్తున్నాడని అడుగుతున్నాం. గత ప్రభుత్వ హయాంలో ఇది నాయకులకు తెలిసి జరిగిందా? తెలియక జరిగిందా? బయటపడిన తర్వాత కూడా నాయకులు తప్పు జరుగుతుందని ఎందుకు ఆపలేదు.అంటే వారి పాత్ర కూడా ఉందని పరోక్ష%శీ%గా వీరు ద్వారా తెలియచేస్తున్నట్లుగా అభిప్రాయాలు వస్తున్నాయి. ఏది సత్యమని విచారణ జరుగుతుంది ఒక పక్కన ఈ ఆలయ నిర్మాణం చేసి మనోభావాలను గౌరవించే దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలియచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల, అనపర్తిటౌన్, కొత్తూరు కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## తొండమాన్‌పురం శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ



**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 8:** తొండమాన్‌పురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేసి వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చతుష్టార్చన, పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఇందులో మూలమూర్తులు, ధ్వజస్తంభం, పరివార దేవతలకు, ఉత్సవ మూర్తులకు పవిత్రలు సమర్పించారు.సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు ఆలయంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ జ్ఞానప్రకాష్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదీర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## పనిచేయని వారిని పక్కన పెడతాం

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే
- పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి




**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి ఆగస్టు:08:** తెలుగుదేశం పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు లభిస్తాయని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. .అందుకు నిదర్శనం ఈరోజు సింగిల్ విండో అధ్యక్షులు గా ప్రమాణ స్వీకారం చేస్తున్న గడ్డం రమణారెడ్డి తోపాటు డైరెక్టర్లు గంగులప్ప , నాగేనాయక్ అని గుర్తు చేశారు. నల్ల మాడ ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మాట్లాడారు.అంతకు ముందు నల్లమాడకు విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర కు ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి మండల ప్రజలు పూల వర్షం కురిపిస్తూ టపాసులు కాలుస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున టిడిపి కార్యకర్తలు తరలిరావడంతో నల్లమాడ మండల కేంద్రంలోని సత్తెమ్మ గుడి నుంచి బస్టాండ్ మీదుగా చైతన్య రథం పై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యులు రమణారెడ్డి గంగులప్ప, నాగేనాయక్ టిడిపి మండల కన్వీనర్ మైలేసి శంకర్ తో పాటు పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలతో పిఎసిఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, టీడీపీకి బాగా కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు లభిస్తాయని అన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. . ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ మైలే శివశంకర్ , సర్పంచ్ భారతి, టీడీపీ నాయకులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.


## క్యాన్సర్ తో హెూంగార్డు మృతి...

- సంతాపం తెలియజేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్
- అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 10 వేలు ఆర్థిక సాయం



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఆగస్టు 8:** అనంతపురం జిల్లా పోలీస్ %మీ ంవ్షిఅశీఅ% విభాగంలో తాడిపత్రి రూరల్ పిఎస్ నందు డ్రైవర్ గా పనిచేస్తున్న హెూంగార్డు నాగరాజు నిన్న రాత్రి క్యాన్సర్ తో హాస్పిటల్లో చికిత్స పొందుతూ చనిపోయాడు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంతాపం వ్యక్తం చేయడంతో పాటు అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. తాడిపత్రి లో ఉంచిన మృతదేహాన్ని ఆర్ ఎస్ ఐ జాఫర్ ఏ ఆర్ ఎస్ ఐ నాగేశ్వరరావు మరియు పి ఎల్ సి నారాయణస్వామితో పాటి తోటి హెూంగార్డ్స్ సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించారు.

## ధర్మవరం లో వరలక్ష్మి వ్రతం వేడుకలు



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 8:** మన దేశంలో హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పాటించినప్పుడే సుఖవంతమైన జీవితము లభిస్తుందని అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం పండుగ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు వరలక్ష్మీ వ్రతమును అర్చకులు ద్వారా సామూహికంగా నిర్వహించుకున్నారు. అర్చకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేవాలయంలో హిందూ సాంప్రదాయ పద్ధతిలో ఇటువంటి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వరలక్ష్మీ వ్రతం ఇంటింటా నిర్వహించడం కూడా జరిగిందని తెలిపారు. ఈ వ్రతాలు నిర్వహించినప్పుడు కుటుంబంలోని కష్టాలు తొలగిపోయి సుఖవంతమైన జీవితము లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, భక్తాదులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9న శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రావణ ఉపకర్మ

**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 8:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఆగస్టు 9న శ్రావణ పౌర్ణమి సందర్భంగా శ్రావణ ఉపకర్మ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 6.30 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ కృష్ణ స్వామివారిని కపిలతీర్థంలోని ఆళ్వార్‌తీర్థంకు తీసుకువెళ్ళి, స్నపన తిరుమంజనం, ఆస్థానం నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు శ్రీ భూ సమేత గోవిందరాజస్వామివారు ఆర్.ఎస్. మాడ వీధిలోని శ్రీ వైఖానసాచార్యులు ఆలయంలో ఆస్థానం నిర్వహించి, అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు.